మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చట్టరీత్యా చర్యలు

- ఏ పార్టీ కార్యకర్తలైనా కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు
- రాజకీయాలకతీతంగా భూభారతిని అమలు చేయాలి
- ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**చిన్నంబావి, మే 3 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో పలుచోట్ల ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, ధరణిలో జరిగిన పొరపాట్ల వల్ల సామాన్యుల ప్రాణాలు పోతున్నాయని అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఇటీవల చిన్నంబావి మండలంలో కోట్లలో విలువ చేసే భూమిని గతంలో మత్స్యకారులకు ఇవ్వడం జరిగిందన్నారు. మత్స్య కారుల భవనం నిర్మాణానికి రూ . 20 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. తర్వాత వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం కబ్జా చేసి సొంత భవనం నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఇటీవల నిబంధనల ప్రకారం దానిని కులదోయడం జరిగిందన్నారు. అదేవిధంగా కొల్లాపూర్ లో జరిగిన రాజాగారి 1600 ఎకరాల భూములను ఆక్రమణలను సైతం వివరించారు. ఇప్పటి వరకు జరిగిన భూ కబ్జాలను తిరిగి ప్రభుత్వ భూమిగా గుర్తించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారుల పై ఉందన్నారు. ఆయన మాట్లాడుతూ వరి కొనుగోలు పై రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వడ్లను తేమ శాతం చూసి సరిగ్గా ఉంటే వెంటనే తూకం చేసుకొని అక్కడే రసీదు ఇచ్చేయాలని రైతుకు రశీదు ఇవ్వకుండా లారీ లోడ్ చేయడాని వీలు లేదన్నారు. రైతులు మిల్లుకు పోవాల్సిన అవసరం లేదన్నారు. తూకం చేసి రసీదు ఇచ్చాక ఒక్క గ్రాము తక్కువ అని చెప్పడానికి వీలు లేదని తెలిపారు. ఒకవేళ అలా జరగకుండా రైతు మిల్లుకు వెళ్లాలి, తరుగు తీయడం వంటివి చేస్తే కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు నిజాయితీగా అత్యంత పేదవారినే గుర్తించి అర్హులైన వారి పేర్లు సిఫారసు చేయాలని సూచించారు. ప్రజలు ఎవ్వరికి ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. చిన్నంబావికి సాగు నీరు అందించేందుకు సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతకు ముందు అన్ని ప్రభుత్వాలు కలిసి కేవలం 65 వేల కోట్లు అప్పులు చేస్తే గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో 8 లక్షల కోట్లు అప్పులు చేశారని వివరించారు. నేను మీతో ఉండి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సామాజిక అంశాలపై మంత్రి మాట్లాడుతూ పేదలు అనవసరంగా ఆర్భాటాలకు వెళ్లి అప్పుల బారిన కురుకుపోతున్నారని అన్నారు. పిల్లలకు ప్రైవేట్ విద్య, ప్రైవేట్ వైద్యం తో పాటు ప్రతి చిన్న దానికి ఫంక్షన్లు సంబరాలు చేస్తూ అప్పుల పాలవుతున్నారని ఈ మంచి పద్ధతి కాదని సూచించారు. నాణ్యమైన విద్య కొరకు రాష్ట్ర ప్రభుత్వము మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఉపాధ్యాయుల నియామకం చేపట్టిందని, తనవంతుగా వచ్చే నిధులను సైతం విద్యా వ్యవస్థలకు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అందువల్ల ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి డబ్బులు ఆదా చేయాలని సూచించారు. అనవసర ఆర్భాటాలకు వెళ్ళవద్దని సూచించారు. ఆరోగ్యం కాపాడుకోవటానికి ప్రతిరోజూ నడక, వ్యాయామం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ఏ చట్టం తీసుకువచ్చిన చట్టం పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంటుందని అందుకే కొత్తగా వచ్చిన భూ భారతి ఆర్.ఒ.ఆర్. చట్టంపై మండల స్థాయిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి వ్యక్తికి భూమితో సంబంధం ఉంటుందని ఏదో ఒక సమయంలో అవసరం వస్తుందన్నారు. అంత ముఖ్యమైన భూమి, భూ చట్టాల పై ప్రతి ఒక్కరు అవగాహన చేసుకోవాలని సూచించారు. సమస్యలు వచ్చి న్యాయ వ్యవస్థకు వెళ్ళాక చట్టంలో ఉన్న అంశం నాకు తెలియదు అనిచెప్పడానికి వీలు లేదన్నారు. ఇంతకు ముందు ఉన్న ధరణి చట్టంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మేధావులతో చర్చించి పటిష్టమైన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏదైనా భూమి రిజిస్ట్రేషన్ చేసే ముందు క్షేత్రస్థాయిలో సర్వే చేసి నాలుగు దిక్కుల హద్దులు నిర్ణయించుకొని పట్టా పాస్ పుస్తకంలో భూమి వివరాలతో పాటు పటం ముద్రించడం జరుగుతుందన్నారు. తద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదన్నారు. రిజిస్ట్రేషన్ లో లేదా మ్యుటేషన్, సక్సెషన్ సమయంలో తప్పు జరిగిందని భావిస్తే ఆర్డీఓ కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆర్డీఓ స్థాయిలో కూడా తప్పు చేస్తే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. పాస్ పుస్తకం తో పాటు ప్రతి భూ కమతానికి ఒక భూధార్‌కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉద్దేశ్యపూర్వకంగా ఎవరైనా తప్పుడు సమాచారం ఇచ్చి రిజిస్ట్రేషన్ లేదా మ్యుటేషన్ చేయించుకున్న లేదా అధికారులు తప్పు చేసిన అప్పీల్ చేసుకుంటే తప్పు చేసిన వారికి నోటీస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులు తప్పు చేస్తే చర్యలు తీసుకొని తప్పును సరి చేసే అవకాశం భూ భారతి చట్టంలో అవకాశం ఉందన్నారు. ఇతరుల భూ రికార్డులు కావాలి అనుకుంటే తహసిల్దార్ సర్టిఫై తో వివరాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి తండ్రి చనిపోతే ఇద్దరు స్లాట్ బుక్ చేసుకొని ఇద్దరమే హక్కుదారులమని అన్యాయంగా మ్యుటేషన్ చేయించుకుంటే ఇంతకు ముందు చట్టంలో తప్పు సరిదిద్దుకోవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. భూ భారతి చట్టంలో నోటీస్ ఇచ్చి సరిదిద్దుకునే అవకాశం ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న సాదా బైనామా కేసులను సైతం ఆర్డీఓ క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించుకునే అవకాశం భూ భారతి చట్టంలో కల్పించిందన్నారు. అందుకే భూ భారతి చట్టం పై ప్రజలు క్షుణ్ణంగా తెలుసుకోవాలని అందుకే చట్టం గురించి కరపత్రాలు పంచడం జరుగుతుందన్నారు. అంతకుముందు భూ భారతి చట్టం గురించి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం ప్రజలకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. డి.సి.సి.బి జిల్లా అధ్యక్షులు మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, సైతం చట్టం గురించి ప్రజలకు వివరించారు. అనంతరం చిన్నం బావి మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, పి. ఏసిఎస్ చైర్మన్ బి.నరసింహ రెడ్డి, తహసిల్దార్, ఎంపీడీఓ రమణ, మాజీ మండల ప్రజా ప్రతినిధులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ అభివృద్ధికి

# మూడు మెగా ప్రాజెక్టులు

- ఐఐఐటి కళాశాల రావడం గర్వకారణం
- రూ. 130 కోట్లతో మన్యంకొండ పుణ్య క్షేత్రం అభివృద్ధికి ప్రణాళికలు
- మహబూబ్‌నగర్‌లో ఇంటర్ స్టేట్ బస్టాండ్ ఏర్పాటుకు సిఎం అనుమతి
- ఐఐఐటి కళాశాల మహబూబ్‌నగర్‌కు రావడంలో ఎమ్మెల్యేలు జిఎంఆర్, అనిరుధ్‌రెడ్డిల సహకారం
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే3 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌కు ఐఐఐటి కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందనిమహబూబ్‌నగర్ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ జాతీయ స్థాయి లేదా రాష్ట్ర స్థాయిలో పేరెన్నిక గల ఒక విద్యాలయాన్ని మహబూబ్‌నగర్‌కు తెస్తామని, మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్‌గా రాష్ట్రంలో నెంబర్ వన్‌లో నిలిపే విధంగా కృషి చేస్తానని నాడు ఎన్నికల సందర్భంగా హామీఇచ్చానని అందుకు అనుగుణంగా నేను నిశ్శబ్దంగా పనిచేస్తున్నానని, నాకు కావాల్సింది మహబూబ్ నగర్ ను అన్నింట్లో మొదటి స్థానంలో ఉంచడమే తన మొదటి ప్రాధాన్యతఅని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్‌లో ఐఐఐటి కళాశాల ఏర్పాటు గురించి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశంలోవివరించడం జరిగిందని, వారు సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకున్నారని, ఐఐఐటి బాసర కళాశాల తరహాలో మహబూబ్‌నగర్ ఐఐఐటి కళాశాల ఉంటుందని ఆయన చెప్పారు. ఐఐఐటి కళాశాలను మహబూబ్ నగర్‌కు తీసుకురావడంలో సఫలీకృతం అయ్యామని, వచ్చే విద్యా సంవత్సరమే కళాశాల ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు. ఐఐఐటి కళాశాల రావడం మన మహబూబ్ నగర్‌కు గర్వకారణం అని ఆయన స్పష్టం చేశారు. అందుకు మహబూబ్ నగర్ జిల్లా ప్రజల తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఐఐఐటి కళాశాల ఏర్పాటు కోసం 4050 ఎకరాల భూమిని విద్యా సంస్థకు కేటాయించాల్సి ఉంటుందని, అందుకే జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో నిన్న మాట్లాడి ఐఐఐటి కి సంబంధించిన భూమిని సేకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఈ రోజు ఐఐఐటి బాసర వైస్ ఛాన్సలర్ బృందానికి జిల్లాలో రెండు మూడు ప్రాంతాల్లో సైట్ చూపించడం జరిగిందని, వారికి నచ్చిన సైట్ ను వారు ఎంపిక చేసుకుంటారని ఆయన తెలిపారు. రాబోయే కొన్ని రోజుల్లో కళాశాలకు సంబంధించిన అనుమతులు వస్తాయని ఆయన చెప్పారు. ఇది ఎంతో గౌరవప్రదమైన విద్యాసంస్థ అని, బాసర ఐఐఐటి కళాశాల లో 9 వేల మంది విద్యార్థులు అక్కడ చదువుతున్నారని, మెరిట్ ఆధారంగా మన ఉమ్మడి జిల్లా విద్యార్థులు కూడా చదువుతున్నారని, ఇక మన జిల్లా విద్యార్థులు అంత దూరం వెళ్ళాల్సిన అవసరం ఇక లేదని, మన మహబూబ్‌నగర్ లోనే ఐఐఐటి కళాశాల లో చదువుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. దేవరకద్ర, జడ్చర్ల ఎమ్మెల్యేలు జి.మధుసూదన్ రెడ్డి, అనిరుధ్‌రెడ్డి సహకారంతోటి, ముఖ్యమంత్రి సమ్మతితో మనకు ఐఐఐటి కళాశాల వస్తున్నట్లు ఆయన చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని మాట ఇచ్చాం ఆ మాట మీదనే మేము నిబద్ధామని ఆయన చెప్పారు. అందుకు అనుగుణంగానే ఎన్నో విద్యాసంస్థలు మహబూబ్‌నగర్‌కు తెస్తున్నామని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్‌లో ఇంటర్ స్టేట్ బస్టాండ్ అవసరాన్ని ముఖ్యమంత్రికి వివరించి, బస్ స్టాండ్ అవసరాన్ని వివరించామని, కర్నాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన లక్షల మంది శైవభక్తులు మన మహబూబ్ నగర్ మీదుగా శ్రీశైలం వెళ్తారని, అందుకు అనుగుణంగా ఇంటర్ స్టేట్ బస్ స్టాండ్ అవసరాన్ని ముఖ్యమంత్రికి వివరించడంతో ముఖ్యమంత్రి -మిగతా4లో..

# భూ భారతి రెవెన్యూ పైలెట్ మండలంగా గోపాలపేట

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి టౌన్, మే 3 ప్రభాతవార్త:** భూ భారతి రెవెన్యూ సదస్సులకు సంబంధించి వనపర్తి జిల్లాలోని గోపాలపేట మండలాన్ని పైలెట్ మండలంగా గుర్తించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. మే 5వ తేదీ నుండి 13 వ తేదీ వరకు గోపాల్ పేట మండలంలోని (9) గ్రామాల్లో షెడ్యూల్ వారిగా రెవెన్యూ అధికారులు సందర్శిస్తారని, రెండు బృందాలు వేరు వేరుగా సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామ ప్రజలకు భూ సమస్యలకు సంబంధించిన నమూనా దరఖాస్తులు ముందుగానే పంపిణీ చేస్తారని, దరఖాస్తులు సరిగ్గా పూరించి రెవెన్యూ సదస్సుకు వచ్చే అధికారులకు అందజేయాలని కోరారు. గోపాల్‌పేట మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బీసీలను మోసం చేసింది కాంగ్రెస్సే..

- కులగణన ఓ తప్పుల తడక
- అర్హులకు ఇండ్లు ఇవ్వకపోతే ఊరుకోను..
- ఇండ్ల విషయంలో ఎంపీ కోట ఎంతో చెప్పండి
- జనగణన విషయంలో కాంగ్రెస్‌ది తప్పుడు ప్రచారం
- మీడియా సమావేశంలో ఎంపీ డీకే అరుణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌గర్ బ్యూరో, మే 3 ప్రభాతవార్త:** జన గణనతో పాటు కుల గణన చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చరిత్రత్మాకమైందనీ, కాంగ్రెస్ చెప్తేనే బిజెపి కులగణన చేస్తుందని చెప్పడం పచ్చి అబద్దం అని మహబూబ్‌గర్ ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ చేసిన కులగణన ఓ తప్పుల తడక అని మండిపడ్డారు. సగం మంది ప్రజలు ఈ కుల గణనలో పాల్గొనలేదని, కానీ మేమే చేసాము అని గొప్పలు చెప్పడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల కోసమే కాంగ్రెస్ ఇలాంటి అంశాలను తెరపైకి తెస్తుందన్నారు. ఓట్ల సీట్ల కోసమే కుల గణన అంటోంది తప్పితే వాళ్ళకి చిత్తశుద్ధి లేదన్నారు. 1931 లో కుల గణన జరిగిందని గుర్తు చేశారు. మత పరమైన రిజర్వేషన్లు కోరడం కాంగ్రెస్ కుట్రలో భాగమేనని, ముస్లిం ఓటు బ్యాంకు కోసమే కులగణన డ్రామా చేస్తుందని కాంగ్రెస్ పై మండిపడ్డారు. ముస్లింలను బీసీలలో చేర్చడం అంటే బీసీలను మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. బీసీ అభ్యున్నతి కోసం పాటు పడుతున్నది బీజేపీ అనీ, ఈ దేశ ఆకాంక్షను నెరవేర్చేందుకు మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. 60 ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎందుకు కులగణన చేపట్టలేదని డీకే అరుణ ప్రశ్నించారు. కుల గణనకు మేమే ఆదర్శం అంటూ కాంగ్రెస్ ఆదర్శం అని చెప్పడం సిగ్గు చేటన్నారు. 2029 వరకుజనగణనతో పాటుకులగననా కూడా చేయాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం గొప్పదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ చేపట్టిన కులగననా బీసీలే వ్యతిరేకించారంటే అర్థం చేసుకోవాలని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలనుఅమలు పరచడంలో పార్టీ విఫలం చెందిందని, రైతుబంధు రాలేదని రుణమాఫీ అందరికీ అందలేదని, ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు ఇవ్వడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో డ్రామాలు ఆడితే ఊరుకోబోమన్నాడు. ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే అర్హుల అని ప్రశ్నించారు. అర్హులతో కలిసి రోడ్లు ఎక్కాల్సి వస్తుంన్నారు.

**ఒక్కో ఎమ్మెల్యేకు 3500 అంట..**

ఎంపీ కోటా కింద 7 అసెంబ్లీలలో ఎన్ని ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాస్తానని చెప్పారు. అర్హులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదన్నారు. సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరిట ట్రాక్టర్లకు కూపన్లు జారీ

- లబ్ధిదారులకు కాకుండా ట్రాక్టర్ యజమానులకు కూపన్లు జారీ?
- ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న రెవెన్యూ అధికారులు



పెద్దాపూర్ గ్రామ సమీపంలో ఉన్న దుందుభి వాగు నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్తున్న ఇసుక ట్రాక్టర్

**ఉప్పునుంతల, మే 3 ప్రభాతవార్త :** చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్నట్లు..దేవుడు పేరిట... పేదలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలని ప్రజా ప్రతినిధుల అలసత్వాన్ని ఆసరా చేసుకొని ఏకంగా మండలానికి మచ్చిక తెస్తున్న అధికారుల పట్ల చర్యలు తీసుకోకపోవడం వల్లవారి ఇష్టానుసారానికి అడ్డు అదుపు లేకుండా పోయింది. మండలంలోని పెద్దాపురం గ్రామ సమీపంలో దుందుభి వాగు నుంచి అనుమతుల పేరిట వందల సంఖ్యలో ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. అమ్రాబాద్ మండలంలోని ఎల్మ పల్లి గ్రామంలో సీసీ రోడ్ పనులు, గుడి గోపురాల పేరిట వందల సంఖ్యల ట్రాక్టర్లకు స్థానిక రెవెన్యూ అధికారులు అనుమతులు ఇచ్చారు. ఆ గ్రామంలో ఎటువంటి పనులు నిర్వహించడం లేదని ఆ గ్రామానికి చెందిన పలువురు విన్నవించుకున్నప్పటికీ గ్రామం పేరు మీద ఒక ఇసుక మాఫియా ముఠా ఏర్పడి అచ్చంపేటలో వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని సంబంధిత అధికారులు ఇచ్చిన ప్రొసీడింగ్ ఆధారంగా ట్రాక్టర్ యజమానులకు ఇందిరమ్మ ఇళ్ల పేరిట ట్రాక్టర్ యజమానులకు కూపన్లు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధన మేరకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని లబ్ది దారుని పేరు లేకుండా ఏకంగా ట్రాక్టర్ యజమానులకు కూపన్లు జారీ చేయడం విరుద్ధంగా ఉందని చెప్పవచ్చు. దుందుభి వాగు నుంచిఅక్రమంగా తరలించకుండా నిబంధనలు పాటిస్తున్నామని సంబంధిత అధికారులు చెప్పుకొస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో అనుమతుల కన్నా అదనంగా తరలించే ప్రయత్నం అక్కడ ఉన్న వారు ప్రోత్సహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆఫ్‌లైన్ పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతుంది. చేతివాటం తీసుకొని కూపన్లు జారీ చేయడంతో నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదని చెప్పవచ్చు. ఉన్నతాధికారులు ఇందిరమ్మ ఇల్లు ఎంపిక చేయాలని ఇప్పుడిప్పుడే క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తున్నప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు ఇందిరమ్మఇల్లు అని కేవలం ట్రాక్టరు యజమానులకు వందల సంఖ్యలో కూపన్లు జారీ చేశారు. డబ్బులు ఇవ్వకపోతే భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, డబ్బులు వస్తుండడంతో దుందుభి లో లూటీ జరుగుతున్న భూగర్భ జలాలు అడగంటి పోతలేవా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద దుందుభి వాగు ను తోడేయడమే వారి లక్ష్యంగా కొనసాగుతుంది. ఈ దుందుభి వాగుపై బిజెపి, టిఆర్ఎస్ నాయకులు గతంలో ఆరోపణ చేస్తూ, గతంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన వారు ప్రస్తుతం నడుస్తున్న దుందుభి వాగు లూటీ జరుగుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదని ఆ ప్రాంతవాసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల పేరిట, సిసి రోడ్లు, గుడి గోపురాలు నిర్మిస్తున్నట్లు జారీ చేస్తున్న కూపన్ల పట్ల నిఘా పెట్టి అసలు కూపన్లు ఎవరికి జారిచేస్తారో క్షేత్రస్థాయిలో విచారణ జరిపితే చరిత్ర మొత్తం బయటపడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకుంటున్న వారి పట్ల చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

**నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ బి.యం.సంతోష్**

**గద్వాల ప్రతినిధి, మే3 ప్రభాతవార్త:** ఈ నెల 4వ తేదీన(ఆదివారం) జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకుఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో1029 మంది పరీక్షకు హాజరు కానున్నారని, ఈ మేరకు గద్వాల పట్టణంలోనిమొత్తం 03 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర పాఠశాల, ప్రభుత్వబాలికల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నీట్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామ న్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించా మని అన్నారు. కాగా, అభ్యర్థులు పరీక్ష ప్రారంభం అయ్యే సమయా నికి కనీసం అరగంట ముందే లోనికి చేరుకోవాల్సి ఉన్నందున, నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవుపలికారు. పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతి స్తారని అన్నారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీవంటి ప్రక్రియలు చేపట్టా ల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు పైన ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అతికించాలని అన్నారు. అదనంగామరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను, అప్డేటెడ్ ఆధార్ కార్డును, లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐ.డి ప్రూఫ్‌ను అభ్యర్థులు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. దివ్యాంగఅభ్యర్థులు వైకల్యాన్ని ధ్రువీ కరించే సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రానికి ఎలక్ట్రా నిక్ ఉపకారణాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ లు ఆభరణాలు వంటివి అనుమతించబడవని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్దసీసీ కెమెరాలను అమర్చడంజరిగిందని, పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని, పోలీసు బందోబస్తుఉంటుందని కలెక్టర్ తెలిపారు. నీట్ పరీక్షకు సంబంధించి అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం 9100901606 నెంబర్‌కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.

# తుర్కలపల్లి చోరీని ఛేదించిన పోలీసులు

- దొంగల నుండి రూ.2 లక్షల 40 వేలు, షిఫ్ట్ డిజైర్ కారు, ద్విచక్రవాహనం, 4 ఫోన్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు
- చోరీ వివరాలు వెల్లడించిన సిఐ నాగార్జున



**కల్వకుర్తి, మే 3 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామంలో గత నెల 21న ఓ ఇంట్లో జరిగిన చోరి కేసును కల్వకుర్తి పోలీస్ బృందం చోటు చేసుకుంది. కల్వకుర్తి పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్ ఆదేశాల మేరకు కల్వకుర్తి డిఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊర్కొండ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొమిరి యాదగిరి తండ్రి ఎల్లయ్య గోవిందు, శివ కూమార్ తండ్రి మల్లయ్య, కల్వకుర్తి మున్సిపాలిటి పరిధిలో ఉన్న సంజాపురంకు చెందిన బెల్లం శ్రీ రామ్ తండ్రి సత్యంలు చోరీలకు పాల్పడ్డారని చోరీ వివరాలను వెల్లడించారు. ఈనెల 21 తుర్కలపల్లి గ్రామంలో జరిగిన చోరీ కేసులో నేరస్థుల వద్ద నుంచి రూ.2 లక్షల 40 వేలు నగదును రికవరీ చేశామన్నారు. అదే విధంగా వారి వద్ద నుంచి నేరం చేయడానికి ఉపయోగించిన షిఫ్ట్ డిజైర్ కారు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నేరస్థులు ఇవే కాకుండా పట్టణంలోని మార్గదర్శి కాలనీలో ఒక ఇంట్లో చోరీకి పాల్పడ్డారని, జనగాం జిల్లాలో ఒక మోటార్ సైకిల్ దొంగతనం చేసినట్లు తెలిపారు. మార్గదర్శి కాలనీలో జరిగిన చోరీలో రూ.10 వేలు నగదు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం చోరీకి పాల్పడ్డ నిందితుల వివరాలను వెల్లడించారు. చోరీలకు పాల్పడిన నిందితులను శనివారం మధ్యాహ్నం 3 గంటలకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి
- పైలెట్ మండలంగా మూసాపేట మండలం ఎంపిక



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 3 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఒక పైలట్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 5 నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించిన విధంగా జిల్లాలో మూసా పేట మండలాన్ని పైలెట్ మండలంగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మూసాపేట పైలెట్ మండలంలో ఈనెల 5 నుంచి 13వరకు అన్ని గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. మూసాపేట పైలెట్ మండలంలో అన్ని గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు తహసిల్దారుల ఆధ్వర్యంలో రెండు రెవెన్యూ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కొక్క టీంలో ఏడుగురు రెవెన్యూ సిబ్బంది ఉంటారని తెలిపారు ప్రతిరోజు రెండు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ఈ రెవెన్యూ సదస్సుల్లో రైతులు ఎదుర్కొనే భూ సమస్యలు ధరణి ద్వారా పరిష్కారం కాని సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం పరిష్కారం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూసాపేట మండలం పైలెట్ మండలంలో ఈనెల 5వ తేదీన ఉదయం 10 గంటల నుండి -మిగతా4లో..

# పత్రికలపై ఆంక్షలు ఉండరాదు

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిది, మే 3 ప్రభాతవార్త:** పత్రికలపై ఆంక్షలు ఉండరాదని పత్రికలు స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో ఉండాలన్న ఉద్దేశంతో 1993 మే 3వ తేదీన పత్రికా స్వేచ్ఛ దినోత్సవం జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో నిర్ణయించడం పత్రికా స్వేచ్ఛకున్న ప్రాధాన్యతను సూచిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ 4వఎస్టేట్‌గా పిలవబడే జర్నలిజాన్ని సమాజాభివృద్ధికి తోడ్పాటునందించేలా ఉపయోగించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పత్రికా స్వేచ్ఛను అంచనా వేయడం, దానిని రక్షించడం, విధుల్లో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళి అర్పించడం, అనేవి ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం లక్ష్యాలు అని తెలిపారు. జర్నలిజం వృత్తిలో ఉంటూ సమాజాభివృద్ధికి పాటుపడే ప్రతి జర్నలిస్టు సోదరుడికి పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదు

◆ బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న డి.నారాయణ

**వనపర్తి రూరల్, మే 3 ప్రభాతవార్త :** ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అన్నారు. శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశం మేరకే మండల ఇన్చార్జి, అధ్యక్షులు, సీనియర్ నాయకుల సమక్షంలో నూతన మండల పదాధికారులు, కార్యవర్గ సభ్యుల పదవికి నామినేషన్లు తీసుకోవడం జరుగుతుందని మండల బాధ్యతకై నామినేషన్ వేయుచున్న అభ్యర్థులు సంస్థాగతంగా పార్టీ విస్తరణకు క్షేత్రస్థాయిలో అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి లబ్ధిదారులకు అందే విధంగా నిరంతరం ప్రజల మధ్యలో ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల మాటున 42 హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా ఒక్క హామీ కూడా అమలు చేయక కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యం చెందిందని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటున్న సన్నబియ్యం, ఇందిరమ్మ ఇల్లు పథకాలలో సింహభాగం కేంద్రం వాటా ఉన్నదని ఆ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏడున్నర లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని దివాలా తీశారని కాంగ్రెస్‌ను గెలిపిస్తే అప్పుల జోలికి వెళ్లకుండా సంక్షేమ పాలన కొనసాగిస్తానని నమ్మించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 15 నెలల కాలంలోనే రూ. 1,80,000 కోట్ల అప్పు చేశారని మారింది నాయకుడు తప్ప పాలన మారలేదని, స్థానిక సంస్థల పదవీకాలం పూర్తయి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారం ఆగిపోయి దాదాపు రెండేళ్లయిన స్థానిక ఎన్నికలు జరిపే ధైర్యం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేదని స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సబిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆర్.లోకనాథ్ రెడ్డి, పురుషోత్తంరెడ్డి, అక్కల రామన్‌గౌడ్, రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, బండారు కుమారస్వామి, పెద్దిరాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి పండుగ మహోత్సవం

◆ కప్పెట బొడ్రాయి పండుగ ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్



కప్పెట బొడ్రాయి పండుగలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్,మే 3,ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)శనివారం భూత్పూర్ మండలంలోని కప్పెట, ఇప్పలపల్లి గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు,పూజల్లో పాల్గొన్నారు. కప్పెట గ్రామంలో గ్రామస్తులు నిర్వహించిన బొడ్రాయి పండుగల మహోత్సవంలో పాల్గొని,గ్రామంలోని బొడ్రాయి,గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ ఇప్పలపల్లి గ్రామంలో ట్రాన్స్ ఫార్మర్లు,తాగునీటి మోటార్లను ప్రారంభించి గ్రామ ప్రజలకు తాగునీటి వసతిని పెంపొందించారు.ఈ సందర్భంగా కప్పెటలో జరిగిన ప్రత్యేక బొడ్రాయి మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ గ్రామాల్లో బొడ్రాయికి చాలా విశిష్టత ఉంటుందని,బొడ్రాయి ఉంటేనే గ్రామానికి అన్ని రకాల మేలు జరుగుతుందని అన్నారు.గ్రామాల్లో బొడ్రాయితో పాటు గ్రామదేవతలనుఆయా గ్రామాల్లో ప్రజలుఎంతో ప్రీతిపాత్రంగా, భక్తిశ్రద్ధలతో కొలుస్తారన్నారు.రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 16నెలల కాలంలో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేశారన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అనతి కాలంలోనే కాంగ్రెస్ రాష్ట్ర ప్రజల అభిమానాన్ని చూరగొందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రు.500లకే వంటగ్యాస్ సిలెండర్,రెండొందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్,వరికి క్వింటాల్‌కు రు.500 బోనస తో పాటు రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ,బీపీఎల్ నిరుపేదలకు రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ,రైతులు పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాల వంటి సంక్షేమ కార్యక్రమంలో విజయవంతంగా అమలౌతున్నాయని పేర్కొన్నారు.పదేళ్లలో లేని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో చేసి చూయించారని తెలిపారు.కాంగ్రెస్ ఎల్లవేళలా ప్రజాపక్ష పార్టీ,ప్రజా సంక్షేమాన్ని కోరే పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి,భూత్పూర్ మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్‌అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు,పట్టణ అధ్యక్షుడు ఆగిరి రవి,మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావులపల్లి మొల్గర నర్సింహులు,మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్,పార్టీ భూత్పూర్ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్,కాంగ్రెస్ కప్పెట గ్రామ కమిటీ అధ్యక్షుడు తూము వెంకట్‌రెడ్డి(టీవీ రెడ్డి),దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్‌నాయకుడు వడ్డెశ్రీనివాసులుతో పాటు సంజీవరెడ్డి, కొండన్న,దెంది లక్ష్మికాంత్‌రెడ్డి,వెంకటేష్,తాటికొండ శేరి రవీంద్‌రెడ్డి,రాంరెడ్డి,మొల్గర వెంకటేష్,మాసగౌడ్, కిట్టురెడ్డి, తమన్నగౌడ్,బాలవర్ధన్‌రెడ్డి,కోట్ల కిష్టయ్య,మంగళి వెంకట్ నారా యణ, అన్వర్‌పాష,మైనొద్దిన్,కోరెపవన్,శివరాములు పాల్గొన్నారు.



ఇప్పలపల్లిలో తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్



ఇప్పలపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్లు,తాగునీటి మోటార్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# చికాగో కార్మికుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి



**అమరచింత మే 3,ప్రభాతవార్త:** సమాన పనికి సమాన వేతనంతో పాటు కార్మికులకు ఎనిమిది గంటల పని దినాలు కల్పించాలని చికాగో కార్మికులు చేసిన పోరాటం కార్మికులు ఆదర్శంగా తీసకొని కార్మికుల హక్కులు సాధించుటకు కొరకు ఐకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం, మండల కార్యదర్శి, జిఎస్ గోపి, సిపిఎం జిల్లా నాయకులు, బి వెంకటేష్, సిపిఎం జిల్లా నాయకులు, ఆర్ ఎన్ రమేష్, కోరారు. శనివారం అమరచింత మండలంలోని పామిరెడ్డి పల్లె గ్రామంలో మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ, అమెరికా దేశంలో చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం విరోచిత పోరాటం చేసి కార్మికుల హక్కులను సాధించుకున్నారని వారు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం జరిగే లేబర్ కోడులను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నూతన ఆర్థిక విధానాలకు వ్యతి రేకంగా కార్మికులు మే డే ను స్ఫూర్తిని తీసుకొని కార్మికుల హక్కుల సాధించుట కొరకు ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శంకర్, మోహన్, చంటి, నాగరాజు,రాజు,అశోక్, రాకేష్, శివకాంత్, తరుణ్, బాలకృష్ణ, వెంకటేష్, చంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నాయకులు



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

**నవాబుపేట,మే 3,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇందిరా క్రాంతి పథకం ఐకెపి మహిళా సంఘాల స్వయం అభివృద్ధికి తోడ్పాటుగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ మద్దతు ధర రైతుల శ్రేయస్సు,వారికి గిట్టుబాటు ధర కల్పిస్తూ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవిందు శివకుమార్ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ డి.రమేష్ కుమార్ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ రాజశేఖర్ నవాబుపేట్ క్లస్టర్ కోఆర్డినేటర్ రమాదేవి మహిళా సంఘం అధ్యక్షులు లక్ష్మమ్మ, హేమలత కార్యదర్శులు, మండల కాంగ్రెస్ నాయకులు ముంత నర్సింలు, బంక వెంకటయ్య, యువత అధ్యక్షులు నీలకంఠం, బంక ఆంజనేయులు, దేవని ఆనంద్, మరికంటి నర్సింలు, చిర్ప సత్యం,కొల్లి నర్సింలు,బంక శ్రీనివాస్, పుట్టి శ్రీనివాస్, బడికల నాగరాజు, సంద పెంటయ్య, దడవాయి సత్యం, నిరంజన్, నర్ల శ్రీశైలం, తదితరులు పాల్గొనడం జరిగింది.

## చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



**నారాయణపేట టౌన్, మే 3 ప్రభాతవార్త:** చట్టాల పట్ల ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ ఎన్.నాగేశ్వరి అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నారాయణపేట మండలం అపక్‌పల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్ములనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతయన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొందవచ్చు అన్నారు. చిన్న పిల్లలకు 18 సంవత్సరాలు నిండకముందే పెళ్లిళ్లు చేస్తున్నారనితెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డిగే హోమ్,గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ ఎన్. నాగేశ్వరి, పంచాయత్ సెక్రటరీస్ ఎండీ. జావీద్, పి.విజయకుమార్, పారలీగల్ వాలంటీర్, రూపిక, కె.యాదమ్మ, పి లక్ష్మి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## డాక్టరేట్ అవార్డు అందుకున్న కాకర్ల భీమయ్య

**నారాయణపేట టౌన్, మే3 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణానికి చెందిన అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య గత 20 సంవత్సరాలనుండి సోషల్ సర్వీస్ సమాజంలో అయన అందించిన సామాజిక ధార్మిక సేవాలను గుర్తించి తమిళనాడు గ్లోబల్ హుమన్ పీస్‌యూనివర్సిటీ వారు శనివారం కన్యాకుమారి వివేకానంద కేంద్ర క్యాంపస్ లో డాక్టరేట్ అవార్డును యూనివర్శిటి చైర్మెన్ మ్యానుల్ వైస్ చైర్మన్ వెంకటేషన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ సర్వీస్ సామాజిక కార్యక్రమాల ద్వారా పలు సేవా కార్యక్రమాలు అందించడంతో కాకర్లను అభినందించి అవార్డు అందజేసినట్లు వారు తెలిపారు.అవార్డుతో తనకు మరింత బాధ్యత పెరిగిందని ఈ సామాజిక సేవలను ఇలాగే కొనసాగించి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని కాకర్ల పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కాకర్లను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. కాకర్లకు అవార్డు రావడం పట్ల జిల్లాకేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అభినందించారు.

## వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం

**నారాయణపేట టౌన్, మే 3 ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ కమిటీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలో వేసవి క్రికెట్ శిక్షణ శిభిరం మే 9న ప్రారంభమవుతున్నట్లు మహబూబ్‌నగర్ జిల్లా క్రికెట్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. రాజశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ సేవా భారతి పాలమూరు విభాగ్ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ సభ్యులు రమణ శిక్షణా శిబిరం గురించి కోరగా స్పందించి ఈ సంవత్సరం ఎంపిక చేయడం జరిగిందన్నారు.శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ శిబిరం మే 9న మినీ స్టేడియం నారాయణపేటలో ప్రారంభిస్తున్నారు. ఈ క్రికెట్ శిక్షణ శిబిరానికి 9 నుంచి 23 సంవత్సరాల వయసున్న బాల బాలికలైన క్రీడాకారులు అందరూ 8 మే వరకు మీ పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు.పూర్తి వివరాల కోసం వ్యాయామ ఉపాధ్యాయులు రమణ 9100753683 నంబర్‌ను సంప్రదించగలరు. క్రీడాకారులకు నెట్స్,జంబుకిట్స్,ఫిట్నెస్ సామాగ్రితోపాటు ప్రతిరోజు అరటిపళ్ళు, బిస్కెట్లు సమకూరుస్తున్నట్లు కమిటీ పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఉమ్మడి జిల్లా స్థాయి 2డే లీగ్ పోటీలలో పాల్గొనేందుకు అవకాశం ఉన్నట్టు అదేవిధంగా జూన్ 25లోనిర్వహించే హెచ్‌సిఏ లీగ్ పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. ఈ సదవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రతిభగల క్రికెట్ క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ మధ్యనే నారాయణపేట జిల్లా మరికల్ మండలం వెంకటాపూర్ గ్రామ క్రీడాకారుడు గణేష్‌ను పలు స్థాయి లీగ్‌లలో పాల్గొని కౌంటిలో పాల్గొనేందుకు మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యక్షుడు సురేష్ కుమార్ సహకారం ఎంతో ఉందని సేవా భారతి, పాలమురు తరపున అభినందనలు తెలిపారు.

## టోల్ గేట్ పేరు మార్చాలని ఎంపీకి వినతి




ఎంపికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**మక్తల్, మే 3 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని టేకులపల్లి, కాచ్‌వార్ గ్రామాల మధ్య 167వ జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించిన టోల్ గేట్‌కు కాచ్‌వార్ పేరు పెట్టడం సరి కాదని, తక్షణమే టేకులపల్లి టోల్‌గేట్‌గా మార్చాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణను కలిసి విన్నవించారు. టోల్ గేట్ నిర్మాణం టేకులపల్లి శివారులో ఉన్నప్పటికి కాచ్‌వార్ పేరు పెట్టడం అన్యాయం అన్నారు. తక్షణమే పేరు మార్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇదే విషయమై నారాయణ పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు కావలి కృష్ణయ్య, తిరుపతి కృష్ణయ్య, వర్క్యార్ రాములు, అడ్వకేట్ నర్సింలు, శ్రావణ్ కుమార్, పొట్టి రాజు, కుర్మయ్య,రాము,శ్రీనివాస్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించని హోటల్‌పై జరిమానా విధిస్తాం

◆ మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి



హోటల్లో తనిఖీలు నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది

**పెబ్బేర్, మే 3 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపాలిటీలో శనివారం రోజు ప్లాస్టిక్,ఫుడ్ ఇన్స్పెక్షన్ రైడ్ లను నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా పెబ్బేరు పట్టణం లోని హోటల్, రెస్టారెంట్ లలో తనిఖీ లను నిర్వహించారు. అలాగే పలు షాప్ లలో సింగల్ యూస్ ప్లాస్టిక్ రైడ్ ను నిర్వహించి ప్లాస్టిక్ వాడే షాప్ ల వారికి రూ.1500/లను జరిమానా విధించారు. మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ హోటల్ వాళ్ళు తప్పని సరిగా నాణ్యాతా ప్రమాణాలు పాటించాలి లేకుంటే చర్యలు తప్పవని అలాగే ప్లాస్టిక్ వాడే,అమ్మే వారిపై కూడా జరిమానాలు విధించబడునని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, జవాన్ రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పిఓ ఉద్యోగం సాధించిన అమ్మాయికి సన్మానం



సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగం సాధించిన అమ్మాయిని సన్మానిస్తున్న దృశ్యం

**శ్రీరంగాపూర్, మే 3 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల్ కంబల పురం గ్రామానికి చెందిన గంధం కురుమయ్య పద్మ దంపతుల కుమార్తె అయిన గంధం లక్ష్మి పేదరికాన్ని జయించి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పిఓగా ఉద్యోగం సాధించిన సందర్భంగా జ్ఞాన జ్యోతి యువజన సంఘం ఆధ్వ ర్యంలో లక్ష్మికి, అదేవిధంగా పదవ తరగతిలో 400 మార్కులకు పైబడి సాధించినటువంటి పావని, సోనీ, వెంకటేష్, ఏలియా విద్యార్థిని విద్యార్థులను శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. పిఓ ఉద్యోగం సాధించిన లక్ష్మి మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డు కాదు అని తన వృత్తి రీత్యా అందరికీ అందుబాటులో ఉంటూ, తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పడం జరిగింది. బ్యాంకు ఉద్యోగం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచిన లక్ష్మిని కుటుంబ సభ్యులు, జ్ఞాన జ్యోతి యువజన సంఘం సభ్యులు, కాలనీవాసులు, గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

## మెగా వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి



వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**మక్తల్, మే 3 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని అనుగొండలో ఈనెల 7న మక్తల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డీవీ చారి కోరారు. ఈ మేరకు శనివారం మక్తల్ పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో మెగా వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ శిబిరంలో హైదరాబాద్ మలక్‌పేటలోని యశోద హాస్పిటల్ నుంచి ప్రత్యేక వైద్య బృందం వచ్చి అన్ని రకాల వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాములు, లక్ష్మణ్, అంజన్ ప్రసాద్, జైపాల్‌రెడ్డి, అనుగొండ శ్రీనివాస్, నాగరాజు, పృథ్వీరాజ్, శరణప్ప, రవికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు బాధితుల వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బాధితులు

**ఖిల్లాగణపురం, మే 3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిడి మాడ గ్రామంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో40 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారు వాటి నిర్మాణం కోసం అప్పుడు టిఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకులు ప్రస్తుతం అధికార పార్టీలో చేరిపోయారు గతంలోని ఒక్కో ఇంటికి లక్షయ నుండి రెండు లక్షల వరకు డబ్బులు చెల్లించామని మళ్లీ లక్ష నుండి లక్ష యాభై వేల రూపాయలు ఇవ్వాలని అధికార పార్టీకి చెందిన నాయకులు ఒత్తిడి తెస్తున్నారు. ఇండ్లు కేటాయించాలంటే కచ్చితంగా డబ్బులు చెల్లించాలని లేదంటే వదులుకోవాలని చెప్పారు. తహసిల్దారు సుగుణ శనివారం గ్రామాన్ని సందర్శించారు. అధికార పార్టీ నాయ కులకు డబ్బులు చెల్లించిన దాదాపు 11 మంది తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు ఎవరికీ కేటాయించలేదని మీరు చెబుతున్నారని మరి కొంత మంది కోడలు నిర్వహించడం వాటికి క్యూరింగ్ చేయించడం తమ సొంత ఇల్లు అనుకునే పనులన్నీ చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నిరుపేదలమైన మా అందరికీ కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని తాసిల్దారును వేడుకున్నారు ఈ విషయమై తాసిల్దార్ మాట్లాడుతూ విచారణ జరిపి జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు నివేదికను అందజేస్తామని అర్హులైన నిరుపేదలందరికీ న్యాయం జరిగేట్లు తగుచర్యలు తీసుకుంటామని వారికిచెప్పారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీకాంత్ గిరిధర్ తిరుపతయ్య డబల్ బెడ్ రూమ్ కు డబ్బులు చెల్లించిన బాధితులు పాల్గొన్నారు.

## 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి



అమరచింతలో సార్వత్రిక సమ్మె పోస్టర్ విడుదల

**అమరచింత, మే 3 ప్రభాతవార్త:** కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, ఆర్ఎన్ రమేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్ అజయ్, బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, బుచ్చన్న, మున్సిప ల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, మహంకాళి ప్రభాకర్ కార్మికులను కోరారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని జిఎస్ శ్రీనివాస్ స్తూపం దగ్గర దేశవ్యాప్త సమ్మె పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారం చేపట్టిన కార్మికుల హక్కులను, చట్టాలను పూర్తిగా రద్దు చేయడానికి కుట్ర పన్నుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని వీటికి వ్యతిరేకంగా గత ఐదు సంవత్సరాల నుండి పోరాటం నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, సుజ్ఞానం, రవి ప్రకాష్, ఎస్ రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఫోటో వార్త.

## ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**ఖిల్లా గణపురం,మే 3 ప్రభాతవార్త:** దేశంలో ఇప్పుడు చేయబోయే జన గణనతో పాటు కుల గణన కూడా చేయాలని కేంద్ర క్యాబినెట్ ద్వారా నిర్ణయం తీసుకోవడం ఆశించదగిన విషయమని మండల బిజెపి అధ్యక్షులు బుచ్చిబాబు, ఓబీసీ కార్యదర్శి అన్నారు. శనివారం స్థానిక బస్టాండ్ ఆవరణలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ వారు మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ద్వారా రాజకీయాల్లో కూడా సర్పంచ్ స్థాయి నుండి ఎమ్మెల్యే ఎంపీ స్థాయి వరకు బీసీలకు సీట్లు పెరిగే అవకాశం ఉందన్నారు ఆర్థిక సామాజ డీసీలు అభివృద్ధి చెందడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దోహదపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ డి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి ఏ దశరథం సి గోపాల్ రెడ్డి ఓ బి సి మండల ఉపాధ్యక్షులు వెంకటేష్ ఓ బి సి మండల అధ్యక్షులు రామ్ చందర్ యువ మోర్చా మండల అధ్యక్షులు గోపి బిజెపి సీనియర్ నాయకులు బెస్త శ్రీనివాసులు టైలర్ గోపాల్ మహిళా నాయకురాలు శాంతమ్మ శివ చరక రాజు మల్లయ్య తిరుపతిరెడ్డి మేఘ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బిజెపి మండల నాయకులు

## ఎండ తీవ్రతతో అంగన్వాడీ సెంటర్లకు సెలవులు



**వీపనగండ్ల, మే 3 ప్రభాతవార్త :** మే నెలలో ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల అంగన్వాడి సెంటర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 30 వరకు సెలవులు ప్రకటించడంతో అంగన్వాడి ఉపాధ్యాయులు మరియు సిఐటియు జిల్లా కార్యదర్శి మండల రాజు ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా శనివారం నాడు వీపనగండ్ల మండల కేంద్రంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి రాష్ట్ర శాఖ పంచాయితీ శాఖ మంత్రి సీతక్కకు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మండ్ల రాజు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగస్తుల ఆందోళన ఫలితంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మేనెలలో ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని చిన్న పిల్లలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆలోచనతో సెలవులు ఇవ్వడం సంతోషదాయకమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు అదే విధంగా ఇదే సహృదయంతో రాష్ట్ర ప్రభుత్వం వారికి ఉన్న సమస్యలను కూడా పరిష్కరించడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు అంగన్వాడి మండల అధ్యక్షురాలు సుగుణబాయి సువర్ణ కమల తదితరులు పాల్గొన్నారు

## కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

**కెటిదొడ్డి, మే 3 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల నియోజక వర్గం లోని కేటిదొడ్డి మండల కేంద్రంలోని ఎం. పి. డి.వో, ఆఫీస్ ప్రక్కన ఉన్న అబేద బేగం /ల లేట్ బందే నవాజ్ నివాసం లో చెప్పుల షావు, లేడీస్ కార్నర్ నిర్వహిస్తూ జీవనం గడుపున్న వీరు నిన్న కూతురు వివాహం గద్వాల పట్టణంలో ఉండగా కుటుంబ సభ్యులందరూ గద్వాలలోఉండగా శుక్రవారం సాయం త్రం సమయంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ గురి కావడంతో ఇల్లు దుకాణాలు కాలిపోయి "12 "లక్షల వరకు నష్టం జరిగిన విషయం తెలిసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి కేటీ దొడ్డి గ్రామంలోని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగినది. భారీ నష్టం జరిగి నష్టపోయిన కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరుపున నష్ట పరిహారం అందే విదంగా చుస్తామని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు అదే విదంగా తాత్కాలికంగా పలు సరుకులను అందజేశారు, ఈ కార్యక్రమంలో కేటీదొడ్డి మండల నాయకులు, కేటీ దొడ్డిఎంపీడీఓ కృష్ణ మోహన్, నాయబ్ తహశీల్దార్ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన ఆలయ పాలకమండలి



సమావేశంలో మాట్లాడుతున్న సంపత్ కుమార్

**మానవపాడు, మే 3 ప్రభాతవార్త :** రాజోలి మండల కేంద్రంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీవైకుంఠ నారాయణస్వామి దేవాలయ నూతన పాలకమండలి కొలువు దీరింది. శనివారం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నేత ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయ చైర్మన్‌గా నారాయణరెడ్డి, ధర్మకర్తలతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. అంతకుముందు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంపత్ కుమార్‌కు ఘన స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాలక మండలికి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి అందరూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగుతుందని తెలిపారు. జోగులాంబ ఆలయ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, తనగల సీతారామిరెడ్డి, షేక్షావలి ఆచారి, దస్తగిరి, వెంకటేష్ యాదవ్, సిరాజ్, రామకృష్ణారెడ్డి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతన లీడ్ బ్యాంకు మేనేజర్

**గద్వాల ప్రతినిధి, మే 3,ప్రభాతవార్త:** నూతన లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎల్.శ్రీనివాస రావు భాద్యతలు చేపట్టి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ను కలిసి పూల మొక్కను అందజేశారు. ఎల్.శ్రీనివాస రావు గతంలో నాగర్ కర్నూల్ పనిచేశారు. గద్వాల్ జిల్లాలో ఈ పదవిలో ఉన్న అయ్యప్ప రెడ్డి బదిలీ కావడంతో శ్రీనివాస రావును ఈ బాధ్యతలకు నియమించారు.

3గద్వాల11: జిల్లా కలెక్టర్‌ను కలిసిన లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రావు

## జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్ సంతోష్



**గద్వాల ప్రతినిధి, మే 3,ప్రభాతవార్త:** శనివారం గద్వాల్ కోర్ట్ నందు ప్రధాన జిల్లా సెషన్స్ న్యాయమూర్తిగా భాద్యతలు చేపట్టిన ఎన్.ప్రేమలతని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెకు పూల మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. శ్రీమతి ప్రేమలత గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రధాన జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తిగా పనిచేశారు. గద్వాల్ జిల్లాలో ఈ పదవిలో ఉన్న కె. కుషా బదిలీ కావడంతో ఆమెను ఈ స్థానానికి నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయవాదులు, అధికారులు హాజరయ్యారు.

## పదో తరగతి పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన ఆటో డ్రైవర్ కుమారుడు

**శ్రీరంగాపూర్, మే 3 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన జల్లాపురం శాంతయ్య భారతి దంపతుల కుమారుడైన జె.సాయి కృష్ణబాబు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను 563 మార్కులు సాధించడం జరిగింది. సాయి కృష్ణబాబు వనపర్తిలోని సివి రామన్ స్కూల్లో చదివి స్కూల్ టాపర్‌గా నిలవడం జరిగింది. తల్లి వ్యవసాయ కూలిగాను, తండ్రిఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న తన కుమారుడు అత్యధిక మార్కులు సాధించినందుకు తన కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. అందరికీ ఆదర్శవంతంగా నిలిచినసాయి కృష్ణబాబును మెచ్చుకుంటూ భవిష్యత్తులో ఇంకా బాగా చదివి ఉన్నతమైన శిఖరాలను అధిరోహిం చాలని కుటుంబ సభ్యులు గ్రామస్తులు కోరారు.

## మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు



**అలంపూర్ మే 3ప్రభాతవార్త:** మద్యం సెవీంచి వాహనం నడిపితే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని అలంపూర్ స్టేషన్ ఇంచార్జి ఎస్. ఐ. నిమ్మల కుమార్ అన్నారు. శనివారం హరిత హోటల్ దగ్గర డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా కొంతమంది మద్యం తాగి వాహనం నడుపు తుండగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టు బట్టరు అని ఎస్ ఐ. తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపే ముందు తమ, తమ, కుటుంబాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. కొన్ని సందర్భాలలో మద్యం సెవీంచిన వ్యక్తుల ప్రాణాలు కోల్పోవలిసి వొస్తుందన్నారు. కావున మండలంలోని ఆయా గ్రామాలలో మద్యం సెవీంచే వ్యక్తులు మద్యం సేవించి వాహనాలను నడుపొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబులు ఆంజనేయులు, గోవర్ధన్, రాజేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఉగ్రదాడి అమానుషం.. వట్టెంలో నిరసన

**బిజినేపల్లి, మే 3 ప్రభాతవార్త:** పహల్గాంలో యాత్రికులపై మూకుమ్మడిగా ఉగ్రవాదులు దాడి చేసి అమానీయంగా ప్రజలను చంపడం హేయమైన చర్య అని హిందూవాదులు మండిపడ్డారు. బిజినేపల్లి మండలంలోని వట్టెం గ్రామంలో అభ్యుదయ హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు నిరసన తెలిపారు. పాకిస్తాన్ జెండాను రోడ్డుపై అతికించి చెప్పులతో తొక్కి నిరసన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా హిందువులను లక్ష్యంగా పెట్టుకొని దాడి చేసి చంపడం దారుణమైన విషయమన్నారు.

# ప్రజలు వడదెబ్బ బారిన పడవద్దు

### ప్రజలకు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ సంతోష్



జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల ప్రతినిధి, మే 3,ప్రభాతవార్త:** వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వడదెబ్బ బారిన పడకుండా జిల్లా ప్రజలు జాగ్రత్తలు వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ సూచించారు. మండుటెండల వల్ల జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండ ప్రజల్లో అవగాహనను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వైద్యారోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారి వారి శాఖల ప్రణాళికకు అను గుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసినవి, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా ప్రజలు జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఈసందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు పెట్టుకోకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాల కంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి కాటన్ వస్త్రాల ను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు ఉపాధి హామీ కార్మికులు ఉదయం వేళలోనే పనులు చేసేలా, పని ప్రదేశాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీటి వసతి, వారికోసం నీడనిచ్చే టెంట్లు ఏర్పాటు చేసే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సీ. హెచ్.సీలలో వైద్యాధికారులు, సిబ్బంది అందరూఅప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలనిఆదేశించారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే, వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే, తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## ప్రజలు సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న షీటీం

**నారాయణపేట టౌన్, మే 3 ప్రభాతవార్త:** ప్రజలు సైబర్ నేరాలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీటీం పోలీసులు బాలరాజు అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద షి టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ నేరాలు, బస్సులలో ప్రయాణించేటప్పుడు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీసీ కెమెరాల ఉపయోగం, రోడ్డు భద్రత నియమాలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని లాటరీ తగిలిందని, తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్‌లు వచ్చుయి అని, తక్కువ రేట్‌కి వాహనాలు దొరుకుతాయని, ఎవరైనా పై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్‌లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదు అని, మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగాఉండాలని అనుకోకుండాసైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే బస్సులలో ప్రయాణం చేసేటప్పుడుప్రజలు అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, లగేజ్ బ్యాగులు విలువైన వస్తువులు, డబ్బులు, కిటికీల దగ్గరకు కూర్చున్నప్పుడు బంగారు గొలుసులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు జ్యోతి, కవిత, ప్రజలు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

■ ఇటుక బట్టి యజమానులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ప్రజా సంఘాల నేతలు



కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**ధన్వాడ, మే 3 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో అక్రమంగా ఇటుక బట్టీలను నిర్వహిస్తున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుములగిద్ద గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒరిస్సా, బీహార్ తదితర దూరపు రాష్ట్రాల నుంచి అక్రమంగా వలస కార్మికులను దిగుమతి చేసుకొని పని చేయించుకుంటున్నారన్నారు. ఇటుక బట్టీలలో పని చేస్తున్న వలస కార్మికులకు నివాసం, మంచినీరు, విద్య, వైద్యం తదితర కనీసమైన సౌకర్యాలు ఇటుక బట్టే యజమానులు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కూలి కూడ అతి తక్కువ చెల్లిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. వ్యవసాయానికి యోగ్యమైన పొలాల్లో ఇటుక బట్టీలను నిర్వహించడం సబబు కాదన్నారు. పంట పొలాలకు తరలించాల్సిన చెరువులలో సారవంతమైనఒండ్రు మట్టిఇటుక బట్టీలకు తరలించుకొని గుట్టలు గుట్టలుగా నిల్వచేసుకుంటున్నారన్నారు. నాలా, వాల్టా, పర్యావరణ కాలుష్యం తదితర చట్టాలు ఉల్లంఘిస్తున్న ఇటుక బట్టి యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించారు. ఈ విషయంపై కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లా డుతూ ఎసిఎల్ మహబూబ్‌నగర్‌కు ఇచ్చిన దరఖాస్తును ఫార్వర్డ్ చేస్తున్నా మరికల్‌లో నిర్వహిస్తున్న ఇటుక బట్టీలపై సమగ్ర విచారణ చేసి నివేదిక తెచ్చుకొని యజమానులు అక్రమంగా నిర్వహణ చేస్తుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



ఇటుక బట్టీల దగ్గర కార్మికుల పిట్టగూడు లాంటి నివాసాలు

# పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకే పదవులు


### వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్



కమిటీ సభ్యులను ఎన్నుకున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, మే 3 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జెండా పట్టి, ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేసిన కార్యకర్తలకే పార్టీ పదవులని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ అన్నారు. శనివారం నారాయణపేట పట్టణం 22 వార్డులో బస్తీ వాసులు కార్యకర్తలతో సమావేశమై మాట్లాడుతూ సామాన్య మానవునికి కావాల్సిన మౌలిక సదుపాయాలు అవసరాలను ఆనాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సాధ్య పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంబడే తెచ్చిన ప్రతి సంక్షేమ పథకం ప్రతి అర్హునికి అందేలా చేయడంతో మరోసారి నిరూపితమైందన్నారు. కుల గణనను అత్యంత పారదర్శకంగా నిర్వహించి, దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టే విధంగా చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మన తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే దిక్సూచిగా నిలబెట్టి చూపించారన్నారు. కులగణన వల్ల ఓబీసీలు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగస్థితిగతులు తెలండమే కాకుండా ఇప్పటివరకు ప్రభుత్వ పరంగా పొందిన పొందాల్సిన అవసరాలను గుర్తించే భాగ్యం కలుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ నాగరాజు, సుధాకర్ మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరిస్తూ రాజ్యాంగాన్ని రాజ్యాంగ స్ఫూర్తిని అందించిన మహానుభావుల జీవిత చరిత్రను, విషయాన్ని నొక్కి చెప్తూ విపులంగా వివరించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం కాంగ్రెస్ పార్టీ వార్డ్ కమిటీని, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పార్టీ కమిటీ అధ్యక్షులుగా రాజేష్ గట్ ఉపాధ్యక్షులుగా మహమ్మద్, సదాత్. ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ అత్తర్ సాజిద్ కార్యదర్శులుగా విజయకుమార్ ధూపత్, మహమ్మద్ ఉస్మాన్ హాజారి, ప్రత్యేక ఆహ్వానితులుగా రిటైర్డ్ టీచర్ వాహిద్ మోల్ సాబ్, సందీప్ కళ్యాణి, నారాయణరావు మిస్కిన్, మోచి బాలప్ప లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గన్ని బ్యాగులు లేక రైతుల అవస్థలు



గన్ని బ్యాగులు లేక కింద పోసిన ధాన్యం

**మల్దకల్, మే3 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు అమ్మకానికి తెచ్చిన వడ్లను తరలించేందుకు గన్ని బ్యాగులు లేక కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఏరోజుకు ఆ రోజు వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన అనంతరం గోదాములకు తరలించేందుకు తగినన్ని గన్ని బ్యాగులను ఏర్పాటు చేయాల్సినపౌరసరఫరాల శాఖ అసలు పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపించారు. తాము కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం ఎక్కడ పోయాలో అర్థం కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే గాలి వానలతో శతమతమవుతున్న రైతులకు చివరకు కొనుగోలు కేంద్రాలలో కూడా ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గన్ని బ్యాగులను స్టాక్ ఉంచి రైతులకు మేలు చేయాలని కోరుతున్నారు.

## అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యం

**పెబ్బేరు మే 3 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపాలిటీ లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో రైతులు ఆరుగలం కష్టపడి పండించిన పంట అమ్ముకుందామని మార్కెట్ యార్డ్ కు తెచ్చిన పలు గ్రామాల రైతులు శుక్రవారం రాత్రి అనుకోకుండా వచ్చిన వర్షానికి తడిసి ముద్దయి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల మాట్లాడుతూ 20 రోజులుగా మార్కెట్లో వరికుప్పలు పోసి పగలురాత్రి కావాలి కాషామని తీరా కంట మొదలుపెట్టిన రోజే రాత్రి వర్షం పడడం చాలా బాధాకరమనిలేటుగా కొనడం వలన ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొని రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరారు.



## విద్యార్థులు ఉచిత సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి : ఎంఈఓ

**తెలకపల్లి, మే3 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 5నుండి 20వ తేదీ వరకు 15 రోజులపాటు నిర్వహించే ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలతలు శనివారం తెలిపారు. ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ నిర్వహించబడునని ఈ శిక్షణలో నలుగురు విద్యా వాలంటీర్లను నియమించి ఇందులో స్పోకెన్ ఇంగ్లీష్, మ్యాస్ బేసిక్స్, ఆటలు, సాంస్కృతిక అంశాలు, హ్యాండ్ రైటింగ్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయము 9 గంటల నుండి 12 గంటల వరకు రోజు మూడు గంటల పాటు తరగతులు నిర్వహించబడునని వారు అన్నారు. మొత్తం 100 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ శిక్షణలోమండలంలోని ఏ పాఠశాల విద్యార్థులైన పాల్గొనవచ్చునని తెలిపారు. విద్యార్థులకు స్నాక్స్ ఇవ్వడం జరుగుతుందని వేసవి సెలవులు వృధా చేసుకోకుండా విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ శిక్షణలో చేరుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, పాఠశాల ఉపాధ్యాయులు అరవిండ్‌లను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## వెల్కిచర్లలో మహిళ దారుణ హత్య

**భూత్పూర్, మే 3,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం వెల్కిచర్ల గ్రామానికి చెందిన నాగమ్మ(43)ను శనివారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా నరికి హత్య చేసినట్లు భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. సదరు నాగమ్మ గత కొన్నేళ్లుగా భార్యభర్తల గొడవల వల్ల భర్తను వదిలి ఒంటరిగా వెల్కిచర్లలో కూలీ పనిచేస్తూ జీవనం సాగిస్తుండేదని ఎస్సై తెలిపారు. హంతకులెవరన్నదీ తెలియరావాల్సి ఉందని, ఈ విషయమై దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు. మృతురాలు నాగమ్మ సోదరుడు కొత్తగొల్ల రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**నవాబ్‌పేట, మే 3 ప్రభాతవార్త:** మండలం చౌడూరు గ్రామానికి చెందిన శిలాపురం లక్ష్మమ్మ భర్త చెన్నయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతికి సంతాపం తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ అంత్యక్రియల ఖర్చు నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్‌నాయకుల సమక్షంలో శ్రీనుయాదవ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్‌లు పరశురాం, ఊళ్ళ రాజు, బిజెపి నాయకులు ఊళ్ళ మల్లేష్ కాంగ్రెస్‌కు చెందిన గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**వీపనగండ్ల, మే 3 ప్రభాతవార్త:** మండలంలోని సంగినేనిపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ ఇంద్రకంటి వెంకటేష్ మాజీ సర్పంచ్ ళి మోలాలి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నారెడ్డి శనివారం నాడు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వాటిని చూయించుకోవడానికి ఇబ్బందులు పడకుండా వారికి తోడుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరుగుతుందని వారు తెలిపారు ఆ గ్రామానికి చెందిన ముద్దంగుల కురుమయ్య 38000 కత్తి రాజేశ్వరి 33,500 సగనమోని శ్రీరామ్ 22,500 అల్లే నారాయణ 32000 ఈ రకంగా వారికి రిలీఫ్ ఫండ్ ఆరోగ్య సమస్యల కోసం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో వీటిని మంజూరు చేయించినట్లు వారు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఆరోగ్య సమస్యలు ద్వారా బాధపడకుండా ఉండేటందుకు వస్తాం వారికి అండగా ఉంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ధనుంజయుడు మీసాల మోహన్ వడ్డే నాగరాజు శ్యామ్ సుందర్ రెడ్డి మీసాల కుర్మయ్య తెలుగు ఏమన్నా పి మోహన్ నాయుడు రాజు తదితరులు పాల్గొన్నారు

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**తెలకపల్లి,మే3, ప్రభాతవార్త:** బాలల హక్కుల పరిరక్షణ అందరూ బాధ్యతగా తీసుకోవాలని వారి హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్1098 /112 నిర్వాహకురాలు ప్రమీల అన్నారు. శనివారం మండల పరిదిలోని ఆలేరు గ్రామంలోని ఉపాధి పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు బాలల హక్కుల పరిరక్షణపై, బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్రతి విద్యార్థి బడిలో ఉండాలని చిన్నారులను పనిలో ఉంచరాదని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కురుమయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

03ఎంబిఎన్ఆర్ 21: బాలల హక్కుల పరిరక్షణ పై అవగాహన కల్పిస్తున్న జిల్లా 1098/112 నిర్వాహకరాలు ప్రమీల.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**వెల్దండ, మే 3 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతుంది. వెల్దండ మండల కేంద్రంలో శనివారం ఏపీఓ ఈశ్వర్‌జీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి గిరితో కలిసి మండల కేంద్రానికి చెందిన దివ్యాంగురాలు భీమమ్మకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయుటకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగాఏపీఓ మాట్లాడుతూ అర్హులైన వారికి ఇల్లు మంజూరు చేస్తామని, నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పుల్లయ్య, నాయకులు రమేష్ తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగులకు బీఎల్ఓ విధులను రద్దు చేయాలని ఆర్డీఓకు వినతి

**కల్వకుర్తి, మే 3 ప్రభాతవార్త:** అంగన్‌వాడీ టీచర్లకు బూత్ లెవెల్ ఆఫీసర్ విధులను రద్దు చేయాలని అంగన్‌వాడీ యూనియన్ కల్వకుర్తి ప్రాజెక్ట్ కమిటీ కార్యదర్శి జయమ్మ పేర్కొన్నారు. శనివారం అంగన్‌వాడీ యూనియన్ కల్వకుర్తి ప్రాజెక్ట్ కమిటీ కార్యదర్శి జయమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులకు ప్రభుత్వం మే నెల అంతా టీచర్స్‌కు, ఆయాలకు ఒకేసారి సెలవులు ఇవ్వడం జరిగిందని, గతంలో 15 రోజులు టీచర్, సెకండ్ 15 రోజులు ఆయాలకు సెలవులు ఇచ్చేవారని, ప్రస్తుతం ఇద్దరికి మే నెల అంతా సెలవులు ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అంతేకాకుండా ఐసిడిఎస్ స్కీము పరిధిలోకి రాని పనులు చేయకూడదని ఎలక్షన్‌కు సంబంధించిన బిఎల్ఓ విధులు, ఇతర సర్వేలు చేయడం వల్లరెగ్యులర్‌గా చేస్తున్న విధులకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. ఐసిడిఎస్ డైరెక్టరేట్ నుండి స్కీముకు సంబంధం లేని పనులు చేయకూడదని సర్క్యులర్ ఉందన్నారు. పిల్లలకు, బాలింతలకు కిషోర బాలికలకు ప్రెగ్నెంట్‌లకు అందించే సేవలకు న్యాయం చేయలేమని, కొంతమంది వయసు రీత్యా కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అందుకని బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నిర్మలమ్మ, పద్మ, జ్యోతి, సునిత, సాహితి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ఉన్నారు.

